# "మసి-పి-మసి"

వోరుగంటి సూర్యకుమారి

నిన్నటి వరకు వాడు నిర్భాగ్యుడురా!" ఏవ్వాడు శేఖర్" అవును జాలిగా చూసాడు శర్మ. శేఖర్ లో జుగుప్సలాంటి నవ్వు. శర్మలో జాలి మేళవించుకున్న ఆత్రుత నిర్భాగ్యుణ్ణి తల్చుకుని ఎందుకో క్రుంగిపోతున్నాడు శర్మ.

"నువ్వెందుకురా అలా మాడిపోతావు" శేఖరం ప్రశ్న, జవాబుగా అనంతంలోనికి చూస్తున్నాడు కనుపించే శూన్యం, కళ్ళలో కొడిగట్టిన కోర్కెలు అతన్ని క్రిందకు మెట్టుమెట్టు నుంచి త్రోసేస్తునట్టు లాగేస్తుంటే "అబజర్వర్" లానిర్భా

మినమాట నిజమే ఇప్పుడు నీలో అందములేదు- నిన్ను ఏంచూసి పెళ్ళి చేసుకోమని అడుగుతున్నావు అనే రవీంద్రమాటలు గుర్తుకువచ్చి ముఖము

గ్యుడ్నితల్చు కుంటూ కుమిలిపోతున్నాడు.

శర్మలోని ఉదాసీనాన్ని భరించలేని శేఖర్ "బిల్లు తీసుకుంటూ "లేరా! బోళాశంకరుళ్ళా వూళ్ళోవాళ్ళ గురించి ఆలోచిస్తూకూర్చుంటే నీకు కడుపు నిండదు వాళ్ళకష్టాలకు వాళ్ళేకారకులు. ఎవరి ఖర్మకు ఎవరు కర్తలు" కడుపు నిండిన వేదాంతం క్రిమ్మరిస్తున్నాడు. జాలి తన సొత్తులా శర్మ జావగారిపోతున్నాడు.

శంకరం శర్మకు బాగా తెలుసు. యిద్దరిదీ ఒకే వూరు పైగా

మీదనుంచి కన్నీళ్ళు జలజల రాలిపడినాయి- ఆ తరువాత మనసుకే ప్రాధాన్యత ఇచ్చే శేఖర్ తో పెళ్ళి జరిగిపోయింది. ★

యిరుగిల్లు, పొరుగిళ్ళ పిల్లలు. వాళ్ళు.చదువుకునే రోజుల్లో శంకరం లోని ఆదర్శాలకు,నీతి నిజాయితీలకు మురిసిపోతు అతన్ని నాయకుడిలా.... ఆదర్శవాదిలా ఆరాధిస్తుండేవాడు. అటువంటి శంకరం చదువు పూర్తిచేసుకుని సంపాదనలోకి దిగాడు.తను చదువుల రీత్యా పొరుగూరు వెళ్ళాల్సి వచ్చింది.స్కూలు ఫైనల్ వరకు కలసి మెలసి చదువుకున్నవారు తాత్కాలికంగా దూరమయిఉద్యోగాన్వేషణలో శంకరం,చదువుతో స్వగ్రామంలో శర్మ విపరీతంగా పోరుసలిపాడు.అదృష్టం కొద్ది శర్మ బ్యాంకులో క్యాషియర్ అయ్యాడు.వ్యనుపూర్తిగానీరసించి సగం ఒక్కి చచ్చిన మానవుడిలా జీవితంలో ఎన్నో అవస్థలు పడ్డాడు.రోజుగడపడం నేర్చుకున్నాడు.

అతికష్టం మీద మేనమామ కూతుర్ని పెళ్ళి చేసుకున్నాడు. శంకరం మేనమామ మొహమాటం తో ఓచిన్న ఉద్యోగం సంపాదించుకున్నాడు. ఆ మేనమామ "హరీఅనకుండావుంటేఆర్నెల్లలోఓ గుమస్తాగా గిరిగీసు కున్న జీవితానికి స్థిర పడేవాడు.అతని దురదృష్టం కొద్ది ఓయాక్సిడెంటులో జీవితాన్ని కోల్పోయిన మేనమామ వల్ల చేసే వుద్యోగంఅతను పోయిన కొద్దిరోజులకుపుటుక్కుమంది.ఇది వరకుఒక్కడికోస మే అల్లాల్లాడే శంకరం యిప్పుడిద్దరి కోసం అగచాట్లు పాలవడం నేర్చుకున్నాడు.

లాగే బండి దారిలోని సన్నని కంకరరాయి తగిలి తలక్రిందుల యినట్లుపూడిన వుద్యోగం వున్న వూపిరి,కట్టుకున్న భార్యకడుపు బాధ....అన్ని అతనిలో పేరుకుని "కసి"జీవితం మీద ద్వేషాన్ని పెంచాయి.బ్రతకాలంటే, నిండు గానవ్వాలంటే తనకు సాధ్యం గాదనే దుర్భరావస్థకు దిగినశంకరానికి తానుగా చేయతగ్గ పని కన బడక పోయేసరికి ....కొద్దిగా చదువు కున్న భార్య కమల తానుగా"నువ్వు సంతోష పెట్టలేక పోతే...."పుల్ల విరుపు ప్రారంభించింది.తాను "నువ్వా మగాడివేనా అన్న"ధోరణిపెంచుకుంది.

పరిస్థితుల ప్రభావంతో మగరాయనిలా బ్రతకలేని శంకరం ముక్కుకుసూటిగా నడిచే సిద్ధాం

తాలను వదిలేయలేక, భార్యకు సమాధానమీయలేక నిర్లిప్తంగా నవ్వేస్తూ బ్రతుకు బండి మీద నత్తనడక సాగిస్తున్నాడు.

ఆ రోజుల్లో....కమలకు తాను బ్రతగ్గలనన్న ధీమా,తన భర్తను మనిషిగా నిలబెట్టగలనన్న ఆశ క్షణక్షణానికి మేరువులా పెరుగుతుంటే,పేరుకు పోయిన నిరాశతో కుప్పలా కూలిన శంకరం కళ్ళు మూసుకుని వంటిని కాలానికి, కరకు అన్యాయానికి విడిచి పుచ్చాడు.

ఆ....తర్వాత....శర్మ కళ్ళు చమ్మగిల్లాయి.అవును మనిషిగా బ్రతికాలంటే మనసు చంపుకోవాలి.మనసు అమ్ముకోవాలి. నమ్ముకున్నానాయ్యం నట్టేట్లో ముంచి వడ్డించిన విస్తరి జీవితం పులాకులా కావడంతో విసిగి వేసారాడు.

శర్మకనుకొలకులలో నీళ్ళు నిలిచాయి."ఎందుకు ఏడుస్తావు? శేఖర్ ప్రశ్నిస్తున్నాడు జవాబు లేని శర్మ జాలి తన సొంత సొమ్ములా ఆర్ధ్రతలో కలిపి విర జిమ్ముతున్నాడు.బాగా వున్నవాడయిన శేఖర్ శర్మకు టాటా చెప్పి రిక్షా ఎక్కాడు.కాలానికి ఎదురీదడమే ధర్మంగా తలచిన శర్మ నడి వీధిన నడుచు కుంటూ తనగదిని సమీపించాడు.

ఓ వారగా వున్న మడతమంచం వాల్చుకొని అంతకు ముందే కొన్న జేబులోని సిగరెట్టు పెట్టి తీసి సిగరెట్టు ముట్టించాడు. సుడులు సుడులుగా పొగ ఆగదిని క్రమ్ముకుంటుందితిరిగిశర్మచుటూ "శంకరంతలపులు"భారంగా ఆగదిలో ముసురు తున్నాయి.

"ఇప్పటి శంకరానికి,ఆనాటి శంకరానికి చాలా తేడావుంది. అవును తనలో తను ఓ లక్షసార్లు అనుకున్నాడు.ఆకలితో అంగలార్చేశంకరం కమలకు అన్నంపెట్ట లేక పోతున్నానని వాపోయే శంకరం,కలిగిన వాడిలా రెండు చేతులతో తింటున్నాడు. తనను నమ్ముకున్న వాళ్ళకు పెడుతున్నాడు.ఆరునెలల్లో అతను ఎంతో ఎదిగాడు.ఎవరికి తెలియనట్లు అందరికి తెలిసి ఎవరు తెలుసుకోలేనంతయిదిగా పైకి పెరిగాడు

ఆనాడు అతన్ని అసహ్యించుకున్న ఎందరో ఇప్పుడు శంకరానికి స్నేహితులు.కలిమి తోచెలిమి

పొందుతూ మనిషి గా అతన్ని గుర్తిస్తు అతని ప్రాపకానికి పరు గులు దీస్తున్నారు.

శంకర్ నిర్భాగ్యుడు కాదు! వేలు చురుక్కు మనడంతో సిగ రెపడ వేసి మరోసిగరెటు అందు కున్నాడుశర్మపూర్ ఫే శంకరం అతని కళ్ళలో,అతని అగ్నిలా తెగని తేజస్సులా వెలుగు తున్నాడు.నరంలా శవంలావుండే శంకరం,కరకరా మనిషిని సైతం నమల గల ఆకలి చూపులశంక రం శర్మను జాలిగాచూస్తున్నాడు ఇప్పటి వరకు శంకరాన్ని చూసి జాలి పడిన శర్మ అతన్నిచూసి సిగ్గు పడుతూ తలవంచు కుంటున్నాడు

ఈ ఆలోచనలకు ముందు రోజు శంకరం,కమల ఓకారులో హుటల్ ముందు దిగారు. అప్పుడే అ ప్రక్కహుటల్ నుండి చప్పగా కాఫీ త్రాగి పక్కపోడి నముల్తూ ఆరిపోయిన సిగరెటు వెలిగించు కుంటున్న శర్మ కళ్ళు జిగేల్ మన్నాయి.శంకరంలో ఎంత మార్పు!కమలలో కనుక్కోలేని ఆకర్షణ!ఎంతఅంతస్తులోవున్నారో అంచనా వేసుకునే సందర్భ ములోలేని శర్మను. ఆశ్చర్యో పరుస్తు "ఏరా! కులాసానా?,, ప్రశ్నించాడు శంకరం అ....! జవాబిచ్చాడు కమలనుఓక్షణం అప్రయత్నంగా చూసిన శర్మ, వారిలోని మార్పుకుకారణంతెల్సు కొనలేకపోయాడు-పోతున్నాడు రా!కాఫీత్రాగుదాం! ఆహ్వానిం చాడు శంకరు.వద్దంటూ సభ్యతను కాదనలేక,వారితో వెళ్ళలేకనాను స్తునడుస్తున్న శర్మను రండి అప్యా యతకలపోసి పిలిచింది కమల. ఆకళ్ళలో తరగని మెరుపు,పిలుపు లోని మధురిమ,ఎంతో చనువు కలుపుగోలుతనం అంతకు మించి ఆమె శరీరం మీదనుండి వచ్చే ఖరీదైన సువాసనలలో మత్తెక్కి చూపుల్ని దిగనీయ నంటున్న తరుణంలో కాలుముందుకుసాగితే అడుగు అప్రయత్నంగా వేసాడు కాఫీ అయింది అన్నమాటేకాని శంకరం పెరుగుదల అర్థంకాలేదు, కమల అలంకరణలసోయగం ,శ కరం సుందర జీవితం....అంతా రంగులకలలా శర్మను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

లెక్కకు మించిన కరెన్సీ, అంతకు మించిన అంతస్థు ఆర్నెల్ల

క్రితం చూసిన శంకరానికి, ఇప్పుడు శర్మ చూసే శంకరానికి సహస్రాంతం తేడా కనిపిస్తుంటే తెల్లబోతున్నాడు. ముగ్గురు బయటికి వచ్చారు. వస్తాను! M.L.A క్వార్టర్సుకు వెళ్ళాలి అర్జంటు పనేన్నట్టు కారులో కూర్చున్నాడు. వస్తానండి ఎప్పుడైన వీలు చూచుకుని ఓసారి రండి మెరుపు తగ్గని కళ్ళలో కాంతిని చిలికిస్తు వయ్యారంగా కారులో కూర్చుందామె.

వార్ని చూస్తు ప్లాటుఫారంమీద నిలబడి పోయిన శర్మతల క్రిందులవుతుంటే ఏమిట్రా ఆలోచిస్తున్నావు? రాత్రికి రమ్మన్నాడా? కొరడాతో వీపు మీద ఛెళ్ మని చరచి నట్టు అడిగాడు శేఖర్. అతని మాటలతో వులిక్కిపడిన శర్మ ఛా అలాగనకురా! అతను.... !ఏదో చెప్పబోతున్నాడు.

"కారెవ్వరిదో తెలుసా? కాబోయే మంత్రిగారిది" తనకు తెలుసన్నట్లు చెబుతున్నాడు. గంటకో వందపడేస్తే చాలు. గంట దాటితే రేటు పెరుగుతుంది. అందంఉంది. మని_షిసొమ్ముకోసం అమ్ముకుటుంది. వాడు చెల్లుబడి చేస్తున్నాడు. నిర్భాగ్యుడు. నిన్నటి వరకు....! శర్మ వినడంతో సంబంధము లేనటు వసపిటలా వాగుతున్నాడు శేఖర్

శేఖర్ మాటలతో తలతిరిగిన శర్మ బ్రతకాలంటే మనిషి గానిలబడాలంటే—బ్రతుకు రోసిన శంకరం పై, జీవితం చితికిన కమల పై నిజానికి శర్మలో జాలి ఆర్ద్రతే కాని కసి_ద్వేషం కనబడటం లేదు సరికదా మని + షి-మని శేఖర్ మాటల్ని అర్థంచేసుకుంటూ వారి బ్రతుక్కి భాష్యంగా నిటూర్చాడు. అందులో వున్న అర్థాలు అతనికి తెలుసు. శంకరాన్ని ఎరుగున్న నెచ్చెలిగా!

అయినా ఇప్పుడా శంకరం మనీ_షి_మని నిజానికీనాడు అతనుగా దిగజారినా సంఘంలో అందరికన్న పైమెట్టుపైన ఘరానాగా బ్రతుకుతున్నాడు కడుపునిండా తింటూ, కొందర్ని పోషిస్తు కమ్మగా నవ్వుతున్నాడు. నిండుగానవ్వుతున్నాడు. అతను ★